## యు.ఎఫ్. ఎస్. సర్వేను పరిశీలించిన ఎంపీడీవో సురేష్ బాబు

**సంతనూతలపాడు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



మండలం లోని మంగమూరు గ్రామంలో బుధవారం నాడు జరుగుచున్న యు. ఎఫ్. ఎస్. సర్వేను ఎంపీడీవో. డి.సురేష్ బాబు పరిశీలించారు. ఈనెల 22 వ తేదీలోపు సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఎంపీడీవో. సురేష్ బాబు సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందికి ఎంపీడీవో సురేష్ బాబు సర్వే ప్రక్రియ వేగవంతానికి పలు సూచనలు ఇచ్చారు. మొదట మంగమూరులోని అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో. పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టి కాహారాన్ని ఆయన పరిశీలన చేశారు. గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వపరంగా వారికి రావలిసిన ఆహారమును సకాలంలో అందించాలన్నారు. వైద్యులచే గర్భవతులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. ప్రతాప్ కుమార్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి మంగమూరు సచివాలయంలో ఎన్ఆర్ఈజీఎస్. పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ పై గ్రామ సభ నిర్వహించారు. గత ఏడాది మంగమూరు గ్రామంలో గత ఏడాది జరిగిన ఎన్ఆర్ఈజీ ఎస్. పనులపై బుధవారం నాడు సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీవో.డి. సురేష్ బాబు దీనిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ మండల ఏపీవో. వాసంతి, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఆర్ఓ. ఓబులేష్

**సంతనూతలపాడు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



సంత నూతలపాడు లోని వడ్డెర పాలెం మండల పరిషత్ పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం నాడు జిల్లా రెవెన్యూ అధికారి ( డిఆర్ఓ ) బి..సిహెచ్. ఓబులేష్ తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో తల్లులు,,పిల్లలతో, డి.ఆర్. ఓ. ఓబులేష్ ఈ సందర్భంగా క్వాలిటీ పౌష్టికాహారం,, తదితర వాటిపై డిఆర్ఓ. ఓబులేష్ సమీక్షించారు. పిల్లలకు సంబంధించి నూరు శాతం హాజరు ఉండాలన్నారు. పిల్లల బరువు, ఎత్తులను డిఆర్ఓ ఈ సందర్భంగా కురిపించారు కొలిపించారు. తక్కువ బరువు గల పిల్లలను ఎన్.ఆర్. సి. కి రిఫర్ చేయాలన్నారు.ఎగ్స్, పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా, లేదా అంటూ తల్లులను డిఆర్ఓ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రాలు బలోపేతానికి నడుం బిగించాలన్నారు. చిన్నారులకు, తల్లులకు అందించే పౌష్టికాహారం పై తగు జాగ్రత్తలపై డిఆర్ఓ. ఓబులేష్ అంగన్వాడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తాహ సిల్దార్. ఎస్. ఎల్. నారాయణ రెడ్డి, మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ. ఇవాంజెలిన్, అంగన్వాడీ సూపర్వైజర్లు నాగలక్ష్మి, దేవసేన, జ్యోతి, శివ నాగ రాజి, అంగన్వాడీ టీచర్ పద్మావతి, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరుకున్న వీఆర్వోల నిరసన

**సంతనూతలపాడు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం వద్ద మండల స్థాయిలో విఆర్ఓ లు ఆధ్వర్యంలో తమ తమ సమస్యలు పరిష్కారం కొరకు చేపడుతున్న నిరసన కార్యక్రమం బుధవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నది. రాష్ట్ర వీఆర్వోల సంఘం పిలుపులో భాగంగా ఈనెల 17 నుండి మూడు రోజులు పాటు ప్రతిరోజు గంటపాటు వీరు నల్ల బ్యాడ్జీలు ధరించి రెవెన్యూ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వర్క్ టు రూలు అమలు చేయాలని, అధికారులు వీఆర్వో ల పై కొనసాగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని వీఆర్వోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సి. ఆదిరెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వీఆర్వోలకు గ్రామాల సర్వేయర్లు, వీఆర్ఏలు. ఈ సందర్భంగా మద్దతు పలికారు. ఈ నిరసన కార్యక్రమ లో వీఆర్వో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటస్వామి, వీఆర్వోలు వినీల, జాలయ్య, సంజీవరావు, మోలాలి, మధు, దాసరి శ్రీనివాసులు, సంతనూతలపాడు సర్వేయర్ ప్రవీణ్ కుమార్, వీఆర్ఏలు. భార్గవి, అశోకు,, తదితరులు పాల్గొన్నారు.. వీఆర్వోలు, గ్రామాల సర్వేయర్లు పై పని ఒత్తిడి బాగా పెరిగింది అన్నారు. ముఖ్యంగా సాయంత్రం ఐదు గంటల తర్వాత 9 గంటల వరకు అధికారులు మీటింగ్ పెట్టడం మరింత దారుణం పలువురు విఆర్ఓ లు వాపోతున్నారు.

## ఇంటి పన్నుల వసువుల ప్రగతిని పరిశీలించిన ఎంపీడీవో కె. స్వరూపరాణి

**జె.పంగులూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని చందలూరు గ్రామంలో జరుగుచున్న అభివృద్ధి పనులను, గ్రామంలో జరుగుచున్న గృహ నిర్మాణములను, ఇంటిపన్ను వసూళ్ల ప్రగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి బుధవారం పరిశీలించారు. మండలంలోని చందలూరు స్వర్ణ గ్రామంలో ఎంపీడీవో కె.స్వరూప రాణి సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి, యు. ఎఫ్. ఎస్ సర్వే పనితీరును తనిఖీ నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సినేషన్ కార్యక్రమా న్ని, రికార్డులను తనిఖీ నిర్వహించారు. చందలూరు జిల్లా పరిషత్ పాఠశాలని సందర్శించి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల అధ్యయనాన్ని, ఉపాధ్యాయుల బోధనాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా అవగాహన కల్పించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ఎం.పి.పి పాఠశాలని విద్యార్థుల హాజరు పట్టిక, విద్యార్థుల విద్యా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలోని ఆహారాన్ని రుచి చూసి పరిశీలించి ఇంకా మెరుగైన పౌష్టి కమైన ఆహారాన్ని పిల్లలకి అందించాలని సూచించారు. ఇంటి పన్ను వసూళ్ల పై గ్రామస్తులతో మాట్లాడి వారికి ఇంటి పన్ను చెల్లించటం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో పంచాయతీ అభివృద్ధి అధికారి బి.కళ్యాణి, గ్రామ పెద్దలు మురుకొండ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు తప్పనిసరిగా చేయించాలి

**జె. పంగులూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని కొండమూరు, జనకవరం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిలుస్తుంది ముఖ్య ఉద్దేశం వివరించి, ఈ రబీ 2025-26 కాలంలో సాగు చేసిన అన్ని పంటలు ఈనెల 20వ తారీకులకు పంట నమోదు చేయించుకోవాలన్నారు. పీ.ఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది పొందుటకు తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మస్తాన్ రావు, మస్తానయ్య ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

**చీమకుర్తి, ప్రభాతవార్త**

చీమకుర్తి ఈస్ట్ బైపాస్ జంక్షన్ వద్ద మోటార్ సైకిల్ ను ఆర్టీసీ బస్సుఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఒంగోలు నుండి శ్రీశైలం వెళ్తున్న అల్ట్రా డీలక్స్ ఆర్టీసీ బస్సు బైక్ పై ఉన్న కోటయ్య, రాజేష్ లను ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన వారిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ వారిని చీమకుర్తి ప్రభుత్వ హాస్పటల్ కి తరలించగా ఇక్కడ మెరుగైన వైద్య సదుపాయాలు లేకపోవడం వలన ఒంగోలుకు తరలించారు. పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ఉలవపాడు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**




అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, పంట నష్టపరిహారం, ప్రభుత్వం ద్వారా అందించు సబ్సిడీలు మరియు ఇన్సూరెన్స్ పొందాలంటే ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వీరేపల్లిలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ రైతులకు తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కావలసిన రైతులు తమ పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, ఓటిపివచ్చు ఫోన్ తీసుకొని మీ గ్రామం లోని రైతు సేవా కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ శైలజ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రకాశం వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

## ఉయ్యాల ఆటే ప్రాణం తీసింది

**- ఇందిరమ్మ కాలనీలో ఏడేళ్ల చిన్నారి దుర్మరణం**

**మార్కాపురం, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**



పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటి వరండాలో చీరతో కట్టిన ఉయ్యాలలో ఆడుకుంటున్న ఏడేళ్ల చిన్నారి సునంద భాగ్యలక్ష్మి ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఉయ్యాలలో తిరుగుతుండగా చీర మెడకు చుట్టుకోవడంతో ఊపిరాడక అపస్మారక స్థితికి చేరింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించిన ప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఎం సైదుబాబు సంఘటన స్థలానికి చేరుకొని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్‌కు బాల్‌కు బెట్టింగ్

- *టీ-20 ప్రపంచ కప్ టోర్నీలో పందెల జోరు*
- *ప్రత్యేక యాప్‌ల ద్వారా నిర్వహణ*
- *యువతే లక్ష్యంగా జూదం*

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఉర్రూతలూగించే టీ20 ప్రపంచ కప్ ప్రారంభమైంది. క్రికెట్ అభిమానులంతా బుల్లి తెరలకు అతుక్కుపోతున్నారు. ఇక యువత గురించి చెప్పనక్కర్లేదు. ఇదే అదునుగా బెట్టింగ్ రాయుళ్లు కూడా రంగంలోకి దిగేశారు. ఏ జట్టు గెలుస్తోంది అన్న రోజుల నుంచి టాస్ ఎవరు గెలుస్తారు, ఏ ఓవర్‌లో ఎన్ని రన్స్ వస్తాయి ఏ బాల్‌కు ఎన్ని రన్స్ కొడతాడు.. ఐదు ఓవర్లు, పది ఓవర్లు, 20 ఓవర్లకు ఆ టీమ్ ఎన్ని రన్స్ చేస్తుంది. ఏ బ్యాట్స్‌మెన్ అధిక పరుగులు తీస్తాడు ఇలా చెప్పుకుంటూ పోతే బాల్ బాల్‌కు క్షణం తీరిక లేకుండా ఆన్‌లైన్ బెట్టింగ్ సాగుతుంది. ఫోన్‌లో యాప్ చేసుకుంటూ బెట్టింగ్ రాయుళ్లు ఆన్‌లైన్‌లో ఎస్.. నో అంటూ బెట్టింగ్ కాసుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం బెట్టింగ్ కొత్త రంగు పులుముకుంది. గతంలోలా ఓ ప్రాంతంలో ఉండి నేరుగా ఒకరితో ఒకరు ఎదురుగా పెట్టుకుని బెట్టింగ్ కాసే పరిస్థితులు ఇప్పుడు లేవు. జూదగాళ్లు హోటళ్లలోని గదులను అద్దెకు తీసుకుని పలాన మ్యాచ్‌కు ఇంత, ఈ ఓవర్‌కు ఇన్ని రన్స్, ఈ బాల్స్ ఇన్ని స్కోర్ అంటూ డబ్బులు కలుపుకునే పరిస్థితులు భాగా తగ్గాయి. అలాగని అవి జరగడం లేదని చెప్పడం లేదు. కొందరు జూదగాళ్లు ఇప్పటికే పాత పద్ధతిని కొనసాగిస్తున్నారు. అయితే ప్రస్తుతం టెక్నాలజీ పరుగులు తీస్తుండడంతో బెట్టింగ్ విధానంలోనూ మార్పులు వచ్చాయి. ప్రత్యేకంగా క్రికెట్ కోసం యాప్‌లు పుట్టుకొచ్చాయి. క్రిక్, క్రికెట్ గురూ, క్రికెట్ మజా, క్రికెట్ ఎక్స్చేంజ్ అనేక యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్‌ల్లో స్కోర్ చేస్తున్న సమయంలో కొన్ని యాడ్‌లు యువతను బెట్టింగ్ వైపు అడుగులు వేస్తున్నాయి. చెన్నై బుక్, సునీల్ అన్న, బెట్ 365 ఇలా వందల యాప్‌లు బెట్టింగ్ కాసేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. బెట్టింగ్ నిర్వహించే వారు యాప్‌ల వివరాలు తెలిపి ముందుగా అడ్వాన్స్‌గా వంద నుండి లక్ష రూపాయలు వరకు వేయాలని సూచిస్తారు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా నగదు జమ అయ్యాక బెట్టింగ్ కాసుకునే అవకాశం కల్పిస్తారు. అయితే బెట్టింగ్ యాప్‌లు నిర్వహించేది ఎవరు మనం పంపే నగదు ఎవరి ఖాతాలో జమ అవుతుంది అన్న



వివరాలు మాత్రం తెలియవు. యాప్‌ల్లో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించే సమయంలో మ్యాచ్ ప్రారంభం కాకముందే సదరు జట్లను బట్టి రేటింగ్ పెడతారు. మ్యాచ్ ప్రారంభం నుంచి చివరి వరకు బెట్టింగ్ ఆడే అవకాశం యాప్‌లలో ఉంటుంది. యాప్‌లు చూపించే రేటింగ్ ప్రకారం బెట్టింగ్ ఆడుకోవచ్చు. ఇది కాక ఫ్యాన్సీలు ఉంటాయి. ఒక ఓవర్‌ను ఇన్ని రన్స్ కొట్టలేరు, కొడతారు ఆ బ్యాట్స్‌మెన్ అన్ని రన్స్ కొడతాడు. పది ఓవర్లలో ఇంత స్కోర్ చేయగలడు. ఇలా ఫ్యాన్సీలు ఆడుకునే అవకాశం ఉండటంతో ప్రతి దానిపై బెట్టింగ్ కాస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించి ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవహారం ఓ వైపు పరుగులు తీస్తుంటే మరో వైపు తాము తక్కువ తిన్నామా అనేలా మరి కొన్ని ముఠాలు పుట్టుకొస్తున్నాయి. టెలిగ్రామ్ యాప్‌ల్లో కొంత మంది మ్యాచ్‌లో ఏ జట్టు గెలుస్తుందో తాము ముందుగానే చెపుతామని అయితే ఇందుకు నగదు పంపాలంటూ వీడియోలు పెడుతున్నారు. కొన్ని గెలిచిన మ్యాచ్‌ల వివరాలు వీడియోల రూపంలో పెట్టి చూశారా మేము చెప్పిందే జరిగిందని ప్రకటనలు గుప్పిస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్‌ల వైపు యువతీ ఎక్కువగా ఆసక్తి చూపుతుంది. నిర్వాహకులు కూడా ఇటువంటి వారినే లక్ష్యంగా చేసుకుంటుంది. సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌ట్యాప్‌లు, బంగారు చైన్‌లు, బైక్‌లు, కార్లు, అధిక వడ్డీలకు రోజువారి వడ్డీలకు కుదవ పెట్టి మ్యాచ్‌లపై పందెం కాస్తుంది. బాల్ బాల్‌కు రేటింగ్‌ల ప్రకారం బెట్టింగ్‌లో పాల్గొంటున్న యువకులు చివరకు నగదును పోగొట్టుకుంటున్నారు. యువతతో పాటు ఈ వ్యసనానికి బానిస అవుతున్న పలువురు కష్టపడిన సొమ్ముతో పాటు ఇంట్లో ఉన్న సొమ్మును, ఆభరణాలను కూడా కుదవపెట్టి అమ్మేసి బెట్టింగ్ కాస్తూ నష్టపోతున్నారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇంట్లో ఉన్న సమయంలో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఫోన్ పట్టుకుని ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి. టెన్షన్‌పడుతూ అటూ ఇటూ తిరుగుతూ మ్యాచ్ పూర్తయ్యే వరకు ఇంటికి రాకపోయినా ఇంట్లో మ్యాచ్ చూస్తూ కోపడుతున్నా ఆ యువకుడు బెట్టింగ్ ఆడుతున్నాడని అర్థం చేసుకోవాలి. సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, బైక్‌లతో పాటు ఇంట్లో వస్తువులు కనిపించకపోయినా వెంటనే ఆరా తీయాలి. బెట్టింగ్ బూతం గురించి అర్థమయ్యేలా చెప్పేందుకు ప్రయత్నించాలి. మానసిక వైద్య నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించాలి.

## ఉర్దూ అకాడమీ క్యాలెండర్ పుష్కరించిన డీఈవో

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ప్రచురించిన ప్రత్యేక క్యాలెండర్లను ప్రకాశం జిల్లా విద్యా శాఖాధికారి సివి రేణుక బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాలెండర్ ద్వారా ప్రసిద్ధ ఉర్దూ రచయితలు, కవులను పరిచయం చేయడమే కాకుండా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు వర్ణ చిత్రాల ద్వారా ప్రజానీకానికి పరిచయం చేయడం బాగుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు ఎం.ఏ.సాలార్, ఒంగోలు నగర అభివృద్ధికమిటీఉపాధ్యక్షులు షేక్ మహబూబ్‌బాషా,షేక్ రహంతుల్లా,జర్నలిస్ట్ షేక్‌నాసిర్ పాల్గొన్నారు.

## ఏపీ వీ ఆర్ ఏ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వం వెంటనే వీఆర్ఏల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ధర్నా జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి పి జ్యోతి అధ్యక్షతన జరిగింది ధర్నా లోసిఐటి యు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. వీఆర్ఏలు అనేక దఫాలుగా ఆందోళనలో పోరాటాలు నిర్వహించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. తెలంగాణ తరహాలో ఫ్లేస్ కెళ్లే వాళ్ళని నామినేలను వీఆర్ఏ గుర్తించాలని ప్రమోషన్ ఇవ్వాలని మండలాల్లో వీఆర్ఏలకు సౌకర్యాలు కల్పించాలని జీవో లేకుండా పని చేయించడం కరెక్ట్ కాదని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుంచి తరతరాలుగా వెట్టిచాకిరి చేస్తున్న రెవెన్యూ డిపార్ట్మెంట్ల వీఆర్ఏ సమస్యల తోటి మగ్గిపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు వేసుకెళ్లిచ్చి సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. స్వాములు సురేష్ పురుషోత్తం పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల వివక్షత సభ్య సమాజానికి మంచిది కాదు

**ఒంగోలు, ప్రభాతవార్త**



మెప్మా నగరపాలక పరిధిలో ఆన్ లైన్‌లో చూపిస్తు అంకెల గారడితో నకిలీ దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపుల వివరములు బహిర్గతం చేసి దివ్యాంగులకు ఉన్న అనుమానాలను తొలగించి సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ ఏ.వో. కాటమల రాణిని కలిసి నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ముల్లా. మదర్ వలి కోరారు.గతంలో 100 గ్రూపులు ఉన్నాయని తరువాత 52,50,35 కు చేరాయని ప్రస్తుతం 33 ఉన్నాయని అంకెల గారడీ చేస్తున్నారు సిటీ మిషన్ మేనేజర్ ల వలన దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక పథకాలు సకాలంలో అందకుండా పోతున్నాయి. ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు ఇతరత్రా అన్ని ఉపయోగకరమైన పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిటీ మిషన్ మేనేజర్ ఫణి కుమారి విధులు నిర్వహించిన కాలంలో బ్యాంకు రుణాలు దివ్యాంగుల ప్రయోజనాలను పూర్తిగా దెబ్బ తీశారని న్యాయంచేయాలన్నారు. కార్యక్రమంలో టి. వెంకటసుబ్బయ్య, షేక్. జిలాని తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పోరు ఓటర్ల జాబితా తయారీకి శిక్ష

**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త**




పల్లె పోరు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు రావడంతో ఆ దిశగా జిల్లా పంచాయతీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా మార్చి 9వ తేదీలోగా ఓటర్ల జాబితా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని ఇప్పటికే కలెక్టర్లతోపాటు డీపీవోలకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ సర్పంచుల పాలకవర్గాల గడువు ఏప్రిల్ 2తో పూర్తి కానుంది. దీంతో వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేస్తోంది. ఓటర్ల జాబితా తయారీ అనంతరం పంచాయతీ సర్పంచి, వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మొదలైంది.జిల్లాల విభజన అనంతరం ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 519, మార్కాపురం జిల్లాలో 406 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2021, ఫిబ్రవరిలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 1,046 గ్రామ పంచాయతీలకు ఎన్నికల ప్రకటన విడుదల చేశారు. ఇందులో కోర్టు కేసుల కారణంగా 28 పంచాయతీలకు ఎన్నికలు నిలిపివేయగా, మిగతా 1,018 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం ఆయా పాలకవర్గాల పదవీకాలం గడువు సమీపించడంతో దానికి ముందుగానే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా 2026, జనవరి ఒకటో తేదీ నాటికి సిద్ధం చేసిన అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలను కలెక్టరేట్ నుంచి మంగళవారం సేకరించారు. వాటి ఆధారంగా పంచాయతీ, వార్డుల వారీ జాబితాలను విభజించనున్నారు. జనవరి 1వ తేదీ అనంతరం ఓటుహక్కు పొందినవారి పేర్లను చివరి వార్డులో కలుపుతారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించినట్లు డీపీవో ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని డిప్యూటీ ఎంపీడీవోలతోపాటు మండలానికి ఒక పంచాయతీ కార్యదర్శి చొప్పున శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## ఒంగోలులో దోమల నివారణ చర్యలు చేపట్టాలి

**- నగరపాలక సంస్థ కమిషనర్ కే వెంకటేశ్వరావు**

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు నగరపాలక సంస్థలోని కమిషనర్ చాంబర్ నందు సానిటరీ ఇన్స్పెక్టర్లు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు శానిటేషన్ పై రివ్యూ మీటింగ్ ను నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు నిర్వహించారు రివ్యూ మీటింగ్ లో నగరంలో దోమల నియంత్రణపై తీసుకోనున్న చర్యలపై పలు సూచనలు చేశారు ఇందులో ప్రతిరోజు సాయంత్రం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు వార్డులలో డ్రైన్స్ శుభ్రం చేయడం నిల్వ ఉన్న మురుగు నీరు లేకుండా శుభ్రపరచడం ముఖ్యంగా పోతురాజు కాలువ నల్ల కాలవ వంటి పెద్ద మురుగునీటి కాలువలపై డ్రోన్స్ తో ఆయిల్ స్ప్రే చేసి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు పట్టణంలోని అన్ని ఖాళీ స్థలాలను యజమానులకు నోటీసులు ఇచ్చి ఆ స్థలంలో వారే పరిశుభ్రపరచుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ ఉపయోగాలను నియంత్రించాలని అలాగే వ్యాపార ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఉంచితే పెనాల్టీ విధించాలని అలాగే పట్టణంలోని వ్యాపారులందరూ ఫిబ్రవరి 28 లోగా ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని ఒంగోలులో ఉన్న 70 సచివాలయాల వారీగా సిబ్బంది తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఈ సమీక్ష సమావేశంలో కోరారు.

## ఉద్యోగులు సమ్మెతో మూతపడిన సహకార సంఘాలు

*- నిలిచిపోయిన రైతాంగ సేవలు*

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం, ఒంగోలు వద్ద ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ. ఉద్యోగులు సమ్మె బాట పట్టారు,రాష్ట్ర వ్యాప్తంగా 36 జి.ఓ అమలు పర్చాలి 2019 మరియు 2024 పి. ర్. సి. ఇవ్వాలని లేని పక్షం లో 50 తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు 2 లక్షలు గ్రాడ్యూటీ సీలింగ్ ఎత్తివేసి ఎక్ట్ ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలి,2019 తరువాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 కు పెంచాలి.సంఘాలు లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని 5లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ మరియు 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే ఈసమస్యలు పరిష్కరించాలని లేకపోతే సమ్మె తో పాటు ఉద్యమం ఇంకా ఉదృతం చేస్తామని తెలియ పర్చడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వాన్ని, అప్కాబ్ , కమిషనర్ ను పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గత 18 నెలలుగా ఎన్నోసార్లు




కోరినప్పటికి మాట ఇచ్చి సమస్యలు తీర్చనందున రాష్ట్ర జె. ఏ. సి. నిర్ణయం మేరకు గత 2 నెలలుగా డి. సి. ఓ. కార్యాలయంల వద్ద , డి. సి. సి. బి. వద్ద, ధర్నాలు చేస్తూ నల్లబ్యాడ్జిలతో విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగాఉన్న 2060 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల ఉద్యోగులు 9000 మంది తో విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం చేసి ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చినప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడంతో రాష్ట్ర జె. ఏ. సి. నిర్ణయం మేరకు రాష్ట్రం లో గల ప్రతి శాసన సభ్యులకి మా సమస్యలు తీర్చమని డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అప్పటికి ప్రభుత్వంలో స్పందన కరువవడంతో గుంటూరు సహకార కమిషనర్ కార్యాలయం వద్ద రాష్ట్రం లో గల 23 జిల్లాలు ఉద్యోగులు 13 రోజులు పాటు వంటా వార్పు కార్యక్రమం చేసాము అప్పటికి ప్రభుత్వం గాని కమిషనర్ గాని స్పందించక పోవడం తో 13న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘ ఉద్యోగులతో కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేసినప్పటికీ ప్రభుత్వం గాని అధికారులు గాని చలనం లేక పోవడంతో రాష్ట్ర జె. ఏ. సి. నిర్ణయం మేరకు పోరాటాన్ని ఉధృతం చేసే దిశగా గత్యంతరం లేని పరిస్థితులలో 16న సోమవారం నుండి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రాష్ట్రంలో గల 2060 పి. ఏ. సి. యస్. ల ఉద్యోగులు నిరవధిక సమ్మెకువెళ్తున్నట్లు రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులందరికి సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె లోకి వెళ్లడం జరిగిందని తెలిపారు.

## మద్దిరాలపాడు క్షతగాత్రులను పరామర్శించిన సుచిత్ర వీరయ్య చౌదరి



**నాగులుప్పలపాడు ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
నిన్నటి రోజున చేకూరపాడు, మద్దిరాలపాడు గ్రామాల మధ్యలో జరిగిన పొగాకు కూలీల రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను వెంకట రమణ హాస్పిటల్ నందు పరామర్శించిన ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ గౌ శ్రీమతి సుచిత్ర వీరయ్య చౌదరి గారు.ఈ సందర్భంగా సుచిత్ర గారు క్షతగాత్రులను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి గురించి హాస్పటల్లో అందుతున్న వైద్య సేవలను గురించి స్వయంగా వారితో మాట్లాడినారు. మీరు అందరూ ధైర్యంగా ఉండాలి అని వారికి ధైర్యం చెప్పి త్వరలో మీరందరూ సంపూర్ణ ఆరోగ్యంతో మరలా మీ పనులు మీరు చేసుకోవాలని వారికి ధైర్యం చెప్పారు.అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు ఎవరు కూడా అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన చాట్లగడ్డ ఎమేలమ్మ గారి అంత్యక్రియలలో 2.30 నిమిషాలకి సుచిత్ర గారు పాల్గొనడం జరుగుతుందని స్వయంగా తెలిపారు.అదే విధంగా ఈ ప్రమాదంలో క్షతగాత్రులకు సంపూర్ణ వైద్య సేవలు అందించిన వెంకటరమణ హాస్పటల్ వారికి సిబ్బంది కూడా సుచిత్ర గారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకర్యక్రమములో మండల పార్టీ అద్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్,నియోజకవర్ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు,గ్రామ పార్టీ పెనుబోతూ సునీల్ బాబు,కొకన్వీనర్ మెట్టు సుబ్బయ్య నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు స్వర్ణ కిషోర్ బాబు, సిరిమల్ల జక్రయ్య,లామా జీవరత్నం మొదలగు వారు పాల్గొన్నారు .

## కాసులకు కక్కుర్తి ప్రైవేట్ పాఠశాలల వైపు చూడని విద్యాశాఖ అధికారులు

**- సింగరాయకొండలో శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌పై ఆరోపణలు**

**- కోచింగ్ సెంటర్ ప్రారంభించేందుకు తల్లిదండ్రులకు సమాచారం**

**సింగరాయకొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని మూలగుంటపాడు గ్రామంలో ఉన్న శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వహణపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నవోదయ, సైనిక్ ప్రవేశ పరీక్షలు ముగిసిన వెంటనే విద్యార్థులను ఇళ్లకు పంపించాల్సి ఉండగా, వారిని హాస్టల్‌లోనే ఉంచి లాంగ్‌టర్మ్ కోచింగ్ పేరుతో కొనసాగిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఇదే సమయంలో వెంటనే కొత్త అడ్మిషన్లు ప్రారంభించడం నిబంధనలకు విరుద్ధమని వారు పేర్కొంటున్నారు.గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కేటాయించే 80 శాతం నవోదయ, సైనిక్ సీట్లను దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నట్లు విద్యార్థుల పేర్లు రిజిస్టర్లో నమోదు చేసి, వాస్తవానికి కోచింగ్ సెంటర్‌లో చదివిస్తూ జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరుమాత్రంగా చేర్పించి హాజరు నమోదు చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఆ హాజరు ఆధారంగా సంక్షేమ పథకాలు కూడా పొందుతున్నట్లు సమాచారం వినిపిస్తుంది. దీనితో నిజమైన గ్రామీణ పేద విద్యార్థులు కు ఉన్నత విద్య అవకాశాలు దూరమవుతున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సీట్లను గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అధిక శాతం సీట్లు మంజూరు చేయడంతో దీన్ని ఆసరాగా తీసుకున్న కోచింగ్ సెంటర్ యాజమాన్యం ప్రభుత్వ ఉపాధ్యాయులతో కుమ్మక్కై ఈ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నారు.ఈ ప్రత్యేక కోచింగ్ సెంటర్ స్కూల్‌లో చదివితే నవోదయలో సీటు ఖాయం” అంటూ తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ స్కూల్ లో ఉపాధ్యాయులు అందరూ యాజమాన్యానికి చెందిన వారే కావడంతో తగిన అర్హతల లేకుండానే బోధన అందిస్తున్నారని తల్లిదండ్రులు నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పర్యవేక్షణ చేయాల్సి న విద్యాశాఖ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ప్రైవేట్ పాఠశాలల వైపు కన్నెత్తి చూడడంలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కోచింగ్ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని, ముఖ్యంగా హాస్టల్ నిర్వహణకు అనుమతి ఎలా ఇచ్చారనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా మూలగుంటపాడు గ్రామంలో మరొక సెంట్రల్ స్కూల్ నిర్వహిస్తూన్న యాజమాన్యం స్కూల్లోనే అనుమతి లేకుండానే హాస్టల్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా మండల ప్రజల్లో వినిపిస్తున్నాయి.ఇటీవల ఇదే పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న తౌషిక్ అను విద్యార్థి అనుమానాస్పద మృతి చెందిన ఘటన జిల్లాలో కలకలం రేపిన విషయం తెలిసిందే.ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగానే రేపటి నుంచి పాఠశాల తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు తల్లిదండ్రులకు సమాచారం అందినట్టు తెలుస్తోంది.ఈ విద్యార్థి మృతి కేసుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్రిమెన్ కమిటీని నియమించారు. ఈ కమిటీలో డిప్యూటీ డిఈఓ, తహసీల్దార్, శిశు సంక్షేమ శాఖ పీడీ విచారణ అధికారులుగా ఉన్నారు. నాలుగు రోజుల్లో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు సమాచారం.ఈ ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయంపై ఎంఈఓ కత్తి శ్రీనివాసరావును వివరణ కోరగా, విద్యార్థి మృతి సంఘటన నేపథ్యంలో యాజమాన్యానికి వాట్సాప్ ద్వారా నోటీసులు జారీ చేశామని తెలిపారు. యాజమాన్యం ఇంకా ఎటువంటి వివరణ ఇవ్వలేదన్నారు. పాఠశాలకు హాస్టల్ అనుమతి లేదని,త్వరలోనే పాఠశాలను సందర్శించి పూర్తి స్థాయి పరిశీలన చేస్తామని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## చంద్రశేఖరరావు భౌతికకాయానికి నివాళి



**సింగరాయకొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్, ఏపీ శాసనమండలి సభ్యులు తలశిలా రఘురామ్ తండ్రి తలశిల చంద్రశేఖరరావు మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పి.ఏ.సీ సభ్యులు, కొండేపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు.బుధవారం విజయవాడ నగరంలోని గొల్లపూడిలో ఉన్న వారి నివాసానికి చేరుకుని పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా రఘురామ్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.చంద్రశేఖరరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలి

**- ఎంపీడీవో జయమణి**



**సింగరాయకొండ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో డి. జయమణిఆదేశించారు. మండలంలోని సోమరాజుపల్లి గ్రామపంచాయతీపరిధిలోనిపకీరుపాలెంలో బుధవారం నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించారు.ఇంటింటికీ వెళ్లి సేకరిస్తున్న వివరాలను పరిశీలించి సచివాలయ సిబ్బందికిపలుసూచనలు చేశారు.ఆధార్ ధృవీకరణతో కుటుంబాల ఆర్థిక,సామాజిక,విద్య,ఉపాధి వివరాలు, రేషన్, పెన్షన్ సమాచారం మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ఈ సర్వే దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి పూర్తి వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోమరాజు పల్లి గ్రామపార్టీ అధ్యక్షులు శీలం సుబ్రహ్మణ్యం (చంటి),సచివాలయ ఉద్యోగి కళ్యాణి,స్థానికులు పాల్గొన్నారు.

## సేవలతోనే ప్రత్యేక గుర్తింపు - ముస్లింలకు సాయం అభినందనీయం





**తాళ్లూరు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన షేక్‌జాన్ కుమారుడు డెక్కన్ క్లాప్ ఫౌండర్, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ వలి కు సేవలకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని దర్శి సీఐ వై. రామారావు, ఎస్ఐ ఎస్.మల్లికార్జునరావులు అన్నారు. బుధవారం తూర్పుగంగవరం, సోమవరప్పాడు గ్రామాల మసీద్‌ల వద్ద ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ప్రారంభోత్సవం సందర్భంగా ఉపవాసదీక్షల అవసరమైన జానీమాజ్, తాజ్బీ, నామాజ్, ఉపవాసాలు ప్రారంభం, ముగింపు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం సీఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ డెక్కన్ క్లాప్ ద్వారా ముస్లింలకు ఉపయోగపడేలా కృషి చేస్తున్న మస్తాన్ వలిని అభినందించారు. ఇలా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.డెక్కన్ క్లాప్‌ఫౌండర్ మస్తాన్ వలి మాట్లాడుతూ వరాల వసంతం,శుభాల సరోవరం రంజాన్ మాసం అని అన్నారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలకు నమాజ్‌కు సంబంధించిన వస్తువులను పంపిణీ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.అలాగే ఒక్క ముస్లింలకే కాకుండా, కుల, మతాలకు అతీతంగా క్రిస్మస్,సంక్రాంతి పండుగలకు కూడా వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇలా సేవా కార్యక్రమాలు చేపట్టిన మస్తాన్ వలిని ప్రజలు, గ్రామస్తులు అభినందించారు.కార్యక్రమంలో జాన్ భా కుమారులు బాజీ, షరీఫ్,గ్రామస్తులు చాట్లదాని, లతీఫ్,జానీ బాషా, బాబు టైలర్,హర్షద్,చిన్న మోలాలీ,అల్లిషా, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ సర్వేలో పాల్గొంటేనే పథకాలు



**తాళ్లూరు, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతి కుటుంబం యూనిఫైడ్ సర్వేలో పాల్గొనడం తప్పనిసరిని ఎంపీడీవో పి.అజిత అన్నారు. మండలంలోని విఠలాపురంలో సచివాలయం సిబ్బంది నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తీరును పరిశీలించారు.అనంతరం అంగన్ వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సరుకులు తనిఖీ చేశారు. చిన్నారులకు మోను ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయం పై ఆరా తీశారు. ఆమె వెంట కృష్ణ చందు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహనా కార్యక్రమం

**పొన్నలూరు ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పొన్నలూరు ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు,ఇతర అంశాల మీద విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ రిజ్వానా మాట్లాడుతూ బాల్య వివాహల వల్ల కలిగే నష్టాలు, బాలికలపై లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు, లింగ వివక్ష, అక్రమ రవాణ, గుడ్ టచ్, బాడ్ టచ్, హెల్ప్ లైన్ 1098 గురించి బాలికలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లలు కూడా బాగా చదువు కొని,అన్ని రంగాలలో ఉన్నత స్థానంలో ఉండాలని తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సేవలు అందుబాటులోకి

**- మెరుగైన ఆరోగ్య సేవలు పొందండి**

**- ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వి. నాగమహేశ్వరి**



**పెద్దదోర్నాల ఫిబ్రవరి 18 ,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్ద దోర్నాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యశాలలో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. గైనకాలజీ, ఎముకల డాక్టర్, ఫిజియోథెరపీ,ఈ ఎన్ టి, కంటి విభాగాలకు అవసరమైన ఆధునిక పరికరాలు ఉండడముతో పాటు ఆయా విభాగాల్లో నిపుణులైన వైద్యులు కూడా ఉన్నారు. ఈ మేరకు ఆస్పత్రి సూపరెంటెంట్ డాక్టర్. వరకవి నాగమహేశ్వరి మాట్లాడుతూ ప్రసూతి సేవలు ప్రభుత్వ వైద్యశాలలో గణనీయంగా జరుగుతున్నాయని తెలిపారు. గర్భిణీలకు పరీక్షలు నిర్వహించటంతో పాటు సురక్షి త ప్రసవాలువాలకు ఆసుపత్రిలో ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయి.ప్రతి నెల 30 కాన్పులు చేయడం చేయడంతో పాటు ఆరు నుండి పది వరకు ఆపరేషన్లకు కూడా చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు కాకుండా కూడా ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా సాధారణ వైద్య సేవలు, అన్ని రక్త పరీక్షలు, ఎక్రే సౌకర్యం, గర్భవతులకు స్కానింగ్ చేయటం జరుగుతుందని తెలిపారు. సాధారణ కానుపులు చేయడంతో పాటు అన్ని రకాల స్త్రీ సంబంధిత రోగ పరీక్షలు చేయడం జరుగుతుందని వివరించారు. అత్యవసర చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ వైద్యశాలలో నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందుబాటులో ఉన్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ వరకవి. నాగమహేశ్వరి విజ్ఞప్తి చేశారు. కంటి శుక్లాల ఆపరేషన్ కు ఆరోగ్యశ్రీ ద్వారా చేయించ కంటి శుక్లాల ఆపరేషన్ కు ఆరోగ్యశ్రీ ద్వారా చేయించడం జరుగుతుందని, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసరంగా రోగికి రక్తం అవసర పడినప్పుడు బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం లో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని ప్రజలు ఆరోగ్య కేంద్రం సేవలు వినియోగించుకొని మెరుగైన ఆరోగ్యం పొందాలని ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ వరకవి. నాగ మహేశ్వరి కోరారు.

## క్రమశిక్షణతో చదువుకోవాలి - పరీక్షల్లో ఉత్తీర్ణులై భవిష్యత్తును నిర్మించుకోవాలి

**- పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ ఫేర్వెల్ డే ఫంక్షన్**

**- ఎం ఈ ఓ. బి మస్తాన్ నాయక్**









**పెద్ద దోర్నాల ఫిబ్రవరి 18 ,ప్రభాతవార్త**
పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవము మరియు పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే ఫంక్షన్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి శ్యామ్ ప్రసన్నతాంజలి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి డి మస్తాన్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రతిరోజు పాఠ్యాంశాలను పునరావృతం చేసుకుంటూ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలంటే ఇష్టముతో కష్టపడి చదువుకోవాలని సూచించారు. విద్యాభ్యాసంతో పాటు క్రీడలు సాంస్కృత కార్యక్రమాల్లో రాణించాలన్నారు. గత ఏడాది 588 మార్కులతో ఇదే పాఠశాల విద్యార్థి మండల ప్రథమ స్థానములో నిలిచారని, ప్రస్తుతం జరగబోయే పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ శాతం మంది ప్రథమ స్థాయిలో నిలచాలని ప్రధానోపాధ్యాయురాలు పి శ్యాం ప్రసన్నతాంజలి కోరారు. పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆశీస్సులు అందజేసి భవిష్యత్తులో ఉన్నత స్థాయి చదువులలో రాణించాలని ఆకాంక్షించారు. 9వ తరగతి, పదవ తరగతి అకడమీక్ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు వి నాగమూర్తి స్పాన్సర్ చేసిన బహుమతులను అందజేశారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి రామా నాయక్ ప్రత్యేకంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నేర్పించిన కోలాటం, లెజిమ్స్ నృత్యాలు విద్యార్థులు అభినయం చేసి నిర్వహించిన నృత్యాలు సభికులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ మెంబర్ మదర్ వలి, ఉపాధ్ ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ మెంబర్ మదర్ వలి, ఉపాధ్యాయులు ఎస్ అనసూయ, టి విజయ మాణిక్యం, టి వెంకట శివ, ఫిజికల్ డైరెక్టర్లు. పి. రామా నాయక్ , హెచ్. రామా నాయక్, జి,శ్రీకాంత్, షేక్ అబ్దుల్ సలాం, ఎంకే మహాదేవి, సుబ్బారెడ్డి, పోలయ్య, ఆవులయ్య, రమాదేవి, నాయబ్ రసూల్, కార్తీక్, నరేష్, షేక్ మహబూబి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## రంజాన్ పవిత్ర మాసం మీ జీవితాలలో కొత్త వెలుగు నింపాలి



**గిద్దలూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**
రంజాన్ పవిత్ర మాసం మీ జీవితాలలో కొత్త వెలుగు నింపాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అల్లా ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది సుఖ సంతోషాలను వర్ధిల్లాలని కోరుకుంటూ ముస్లిం ప్రజలందరికీ రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, ఖురాన్ పఠనంతో గడిపే ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టరేట్ పనులు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ రాజాబాబు



**మార్కాపురం, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
మార్కాపురం నూతన కలెక్టరేట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం మార్కాపురంకు వచ్చిన కలెక్టర్, కలెక్టరేట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగంగా పూర్తయితే జిల్లా పరిపాలన మొత్తం కలెక్టరేట్ నుంచే నిర్వహించేందుకు వీలవుతుందని, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మెయిన్ రోడ్ నుంచి కలెక్టరేట్ వరకు ఇటీవల ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, తహసీల్దార్ చిరంజీవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముప్పై ఏళ్ల నిరీక్షణకు ముగింపు కావాలి

**- వెలుగొండ నిర్వాసితుల ఆందోళన**

**- వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితుల భారీ ధర్నా**



**మార్కాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెరుగైన ప్యాకేజీ చెల్లించి, 2026 వరద సీజన్‌కు నీరు విడుదలచేసే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకు లందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ ఆర్ పరిహారం అందజేయాలని నిర్వాసితుల సంఘం విజ్ఞప్తి చేసింది.ఈ నేపథ్యంలో ఈనెల 21వ తేదీ శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ (ఆర్డీవో) కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు ప్రకటించారు. 11గ్రామాల నిర్వాసితులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం 2026 జూన్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి, 2026 వరద సీజన్ నాటికి నీరు విడుదల చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫిబ్రవరి 25న మార్కాపురం వెలుగొండ ప్రాజెక్టు పరిశీలనకు రానున్నారని తెలిసింది. ఈ పర్యటనకు ముందు నిర్వాసితుల సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని సంఘం డిమాండ్ చేసింది. మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దగ్గుపాటి సోమయ్య, నిర్వాసితుల సంఘం కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, గత 30ఏళ్లుగా నిర్వాసితులు తీవ్ర అసౌకర్యాల మధ్య జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మాటలకే పరిమితం అవుతోందని విమర్శించారు. ఆర్ ఆర్ ప్యాకేజీని రూ.20 లక్షలకు పెంచి, అన్ని గ్రామాల్లో ఒకేసారి నిర్వాసితులందరికీ చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల నిర్వాసితులు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సీఐటియు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లేఅవుట్లలో 7,870 ఖాళీ ప్లాట్లు

**- రద్దు చేసి కొత్త లబ్ధిదారులకు ఇవ్వాలి**

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



**మార్కాపురం, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గత ప్రభుత్వ హయాంలో వైసీపీ పాలనలో జరిగిన హౌసింగ్ లేఅవుట్ల అసంబద్ధ కేటాయింపులపై సుదీర్ఘంగా మాట్లాడారు. తన నియోజకవర్గంలో నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని పేర్కొంటూ, గత ప్రభుత్వ కాలంలో“జగనన్న లేఅవుట్లు” పేరుతో 14,280 హౌస్ ప్లాట్లు కేటాయించారని తెలిపారు. అయితే, అందులో కేవలం 6,400 లబ్ధిదారులతో మాత్రమే ఫిల్ చేశారని, మిగిలిన 7,870 ప్లాట్లు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. ఈ ఖాళీ ప్లాట్లలో కనీసం ఇళ్ల గానీ, పునాదులు గానీ నిర్మించలేదని, ప్రభుత్వ భూమి వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత మంత్రి ఈ ఖాళీ ప్లాట్లను రద్దు చేసి కొత్త అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని,అదే సమయంలో ప్రభుత్వ ఖజానాకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ విషయంపై హౌసింగ్ శాఖ తక్షణ చర్యలు తీసుకుని అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని శాసనసభ సాక్షిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## యూనియన్ బ్యాంక్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్

**- ప్రకాశం జిల్లా రీజినల్ కార్యదర్శిగా అబ్దుల్ ఫరూక్**




**కొమరోలు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా యూనియన్ బ్యాంకు మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్‌ను నియమిస్తూ హైదరాబాదులో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ బ్యాంక్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసి అబ్దుల్‌ఫరూక్‌ను సత్కరించి అభినందించారు. హైదరాబాదులో గత శనివారం యూనియన్ బ్యాంక్ జనరల్ బాడీ విస్తృత సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, తెలంగాణ యూనియన్ బ్యాంక్ మైనార్టీ అసోసియేషన్ అధ్యక్షులు తారీక్ అన్సారి, హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, జనరల్ మేనేజర్ కృష్ణన్, గుంటూరు యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ సయ్యద్ జవహర్, యూనియన్ బ్యాంక్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ రఫీ జానీ యూనియన్ బ్యాంకు మైనార్టీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకులలో పనిచేస్తూ మైనార్టీ ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు, పాఠశాల కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడంతోపాటు రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహించడం తదితర అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ యూనియన్ బ్యాంక్ మైనారిటి వెల్ఫేర్ అసోసియేషన్ కు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెడుతున్న కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ ను గుర్తించి అభినందించారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ ఫరూక్ ను ఒంగోలు యూనియన్ బ్యాంకు రీజియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ పరూక్ ను జ్ఞాపికతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ దేశంలో అనేక బ్యాంకులు పనిచేస్తున్నప్పటికీ వాటిల్లో యూనియన్ బ్యాంకులలో మాత్రమే మైనార్టీ అసోసియేషన్ ఏర్పడి కొనసాగుతూ ఉండటం హర్షణీయమని పేర్కొన్నారు. మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ లో పనిచేస్తున్న కార్యవర్గ సభ్యులు మైనార్టీల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కృషి చేస్తూ, కష్టనష్టాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి తనను సన్మానించి అభినందించడంతో పాటు ప్రకాశం జిల్లా రీజియన్ కార్యదర్శిగా నియమించి నందుకు ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. తాను యూనియన్ బ్యాంక్ అభివృద్ధికి, ఖాతాదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే, సమాజ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నానని,తనను ప్రకాశం జిల్లా యూనియన్ బ్యాంకు మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమించి నందువల్ల మైనార్టీ ఉద్యోగుల అభ్యున్నతికి, వారి హక్కుల సాధనకు కృషి చేయడంతోపాటు, సభ్యుల కష్టనష్టాలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే గొప్ప సదవకాశాన్ని తనకు కల్పించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని కొమరోలు యూనియన్ బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫారూఖ్ పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులుగా పని చేస్తూ గత 11 సంవత్సరాల క్రితం ఉద్యోగ పదవి విరమణ చేసినప్పటికీ ఇప్పటికీ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ హక్కుల సాధనకృషి చేస్తున్న సయ్యద్ రఫీజానీ పాల్గొనడంతో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు సభ్యులు హర్షంవ్యక్తం చేస్తూ ఆయనసేవలను కొనియాడుతూ అభినందించారు.

## రైతులకు మరింత ప్రోత్సాహం

**- వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణ పరిమితి పెంపు**

**- కలెక్టర్ పి రాజాబాబు**



**మార్కాపురం ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణ ఆర్థికపరపతిని పెంచి రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు ఆర్థిక పరపతిని పెంచేందుకు తీసుకోవాల్సి న చర్యలపై కలెక్టర్ బ్యాంకర్లు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రైతుకు బ్యాంకుల ద్వారా తగిన ఆర్థిక సహాయం అందేలా చూడాలని సూచించారు. ఉద్యానవన పంటలను విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాల్లో కొత్త పంటల సాగుకు రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాలాజీ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ జెన్నేమ్మ, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిని, పీడీసీసీ బ్యాంకు జనరల్‌మేనేజర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**- మార్కాపురంలో జై జవాన్ మహా ధర్నా**



**మార్కాపురం, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**

దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన మాజీ సైనికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో మహా ధర్నా జరిగింది. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జై జవాన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ సైనికులు, వీరనారీమణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ హౌసింగ్ బోర్డు ప్రెసిడెంట్ చిన్నయ్య మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం కేటాయించిన భూములను తిరిగి రద్దు చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె ఇళ్లలో నివసిస్తూ అద్దెలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నామని, దేశ భద్రత కోసం సేవలందించిన తమకు ప్రభుత్వం కనీసం నివాస స్థలం కేటాయించడం ధర్మమని పేర్కొన్నారు. ధర్నాకు హాజరైన జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, మాజీ సైనికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి వీలైనంత త్వరగా తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ హౌసింగ్ బోర్డు ప్రెసిడెంట్ చిన్నయ్య, జై జవాన్‌యూనియన్ ప్రెసిడెంట్ హరినారాయణరెడ్డి, సెక్రటరీ శేషసాయి,నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, అందే కృష్ణయ్యతో పాటు పలువురు మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రగతి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు

**కొమరోలు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**





మండల కేంద్రమైన కొమరోలు ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జె నాగరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో కాలేజీ ఓ ముఖ్యమైన భాగమని కాలేజీలో విద్యను అభ్యసించిన సమయం,అందులోని అనుభవాలు ఎప్పటికీ మర్చిపోలేని మధురస్మృతులుగా ఉంటాయన్నారు. కాలేజీ రోజుల్లో మిత్రులతో గడిపిన క్షణాలు, అభ్యాసాలు, స్నేహం, కాలేజీ పూర్తి చేసినప్పుడు ఫేర్వెల్ ఫంక్షన్ సమయంలో గుర్తుకు వస్తాయని తెలిపారు. విద్యార్థినివిద్యార్థుసాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రగతి కళాశాల డైరెక్టర్లు శ్రీ రామకృష్ణారెడ్డి ,కందుల సందీప్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు ఆయా రంగాలలో రాణించి తమ వంతు సమాజ సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబిసి మోర్చా గిద్దలూరు పట్టణ అధ్యక్షులుగా జనార్ధన్ నియామకం

**గిద్దలూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



బీజేపీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, జిల్లా ఓబిసి అధ్యక్షులు దండు శ్రీనివాసులు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులుగా జనార్ధన్‌ను నియామకం చేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ పార్టీ విస్తరణ లో ఓబిసి మోర్చా నూతన అధ్యక్షులు జనార్ధన్ పార్టీ విస్తరణకు మరింత కృషి చేయాలని సూచించారు. నూతన ఓబిసి అధ్యక్షులుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరి చేతుల మీదుగా నియామక పత్రము అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్, మునగనూరి రామకృష్ణ, పట్టణ మాజీ బిజెవైఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## కందుకూరులో కాలేజీలో నవయువ కవిసమ్మేళనం

**- తెలుగు బాషను ప్రతిఒక్కరూ ఆరాదించాలి**

**- త్వరలో ఒంగోలులో ప్రపంచ తెలుగు మహాసభలు**

**- గాయకుడు గజల్ శ్రీనివాస్**

**కందుకూరు పిబ్రవరి 18,ప్రభాతవార్త**



తెలుగు బాషను ప్రతిఒక్కరూ ఆరాధించాలని ప్రఖ్యాత గాయకుడు డా॥గజల్ శ్రీనివాస్ అన్నారు. ఇందుకోసం త్వరలో ఒంగోలులో ప్రపంచ బాలల తెలుగు మహాసభలను నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక విద్యార్థులు రచించిన కవితలును అందులో ప్రదర్శింపచేస్తామన్నారు. బుదవారం కందుకూరు టీఆర్ఆర్ డిగ్రీ స్వయంప్రతిపత్తి కళాశాలలో నవయువ కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తెలుగు బాష ప్రాముఖ్యతను పాధాన్యతను వివరించారు. ప్రస్తుతం తెలుగుబాష మ్యూజియంలోకి పోతుందని ఆవేదనచెందారు. తాను ఆంగ్లవ్యతిరేకిని కాదన్నారు. విద్యార్థులంతా ఉన్నత విలువలు కలిగి ఉండాలని ఉద్బోదించారు. తల్లిదండ్రుల కృషి,అధ్యాపకుల మార్గదర్శకాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. గజల్స్ తో గేయాలతో విద్యార్థుల్ని ఉర్రూతలూగించారు. మానవ విలువలు గురించిప్రస్తావించారు. మనిషి జీవించి ఉన్నప్పుడే పరస్పరసహాయసహకారాలు ఉండాలన్నారు. దురదృష్టవశాత్తు జీవితకాలంలో కనీసం ఒక పుష్పాన్ని కూడా బహుకరించని బందుమిత్రులు మనిషి పార్థివ దేహానికి మాత్రం పుష్పాంజలి నిమిత్తం లక్షలాదిరూపాయలు వెచ్చిస్తున్నారని శ్రీనివాస్ ఆవేదన చెందారు. అనంతరం ఒంగోలుకు చెందిన నెక్స్ జెన్ పాఠశాల వ్యవస్థాపకులు డా॥ కె.మురళీధర్ రెడ్డి,కోగంటి శ్రీకాంత్‌లు మాట్లాడుతూ తమతోపాటు గజల్ శ్రీనివాస్ మరియు విశ్వసాహితీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లి రమావతి తెలుగు భాషాభివృద్ధికి,విశ్వవ్యాప్తికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. డా॥రంగిశెట్టి రమేష్ మాట్లాడుతూ తెలుగు భాషే అమ్మ భాషన్నారు. అదే మన ఊపిరి అన్నారు. సామాజిక విభాగం అధ్యక్షులు డాక్టర్ బి.వి.రమణ విద్యాబ్యాసంలోనే తెలుగుబాషపై పట్టుసాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తాము రచించిన కవితల్ని వినిపించారు. ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె.సుజాత,సిహెచ్.అలేఖ్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమలనాధునిపాలెం పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ - కందుకూరు ఎంఈవో శర్మ**

**కందుకూరు ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**



విద్యాబ్యాసంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్థానిక ఎంఈవో నాగకుమార్‌శర్మ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆయన తన అధికారపర్యటనలో బాగంగా ఎంఈవో-2 సుబ్బారెడ్డితో కలిసి పట్టణంలోని అమలనాధుని వారి పాలెం మోడల్‌ప్రైమరీస్కూలు నిర్వహణా తీరుతెన్నులను ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. క్షేత్రస్థాయి విద్యార్థులను ఆన్‌లైన్‌తో పోల్చిచూశారు. తరగతి గదుల కెళ్లి విద్యాబోధన,విద్యాబ్యాసం తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యసనాపలితాలను విద్యార్థులనుంచి రాబట్టారు. మధ్యాహ్నబోజనపధకంలో ఆహారపదార్థాల శుచిశుభ్రత నాణ్యతా ప్రమాణాలు గమనించారు. అనంతరం ఉపాధ్యాయులుతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని స్కై గ్రూపులోకి తీసుకురావాలని కోరారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మమేకమై ప్రతినెల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ద్వారా విద్యార్థుల ప్రగతి తెలియజేయాలని తెలిపారు. పాఠ్య పుస్తకాలు,సాధన పుస్తకాలలోని సిలబస్ అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.సుభాషిని,ఇన్స్పెక్షన్ ప్యానెల్ సభ్యులు దివి కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గల్లా వెంకట్రావు, పివి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు శారదాదేవి, ప్రసన్నకుమారి, కోటయ్య,లక్ష్మినరసింహం సిఆర్ఎంటి షరీఫా పాల్గొన్నారు.

## మసీదుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలి

**- కమీషనర్ కలిసిన ముస్లిం పెద్దలు**



**కందుకూరు ,పిబ్రవరి 18,ప్రభాతవార్త**

రంజాన్ మాసారంభం సందర్భంగా పట్టణంలోని మసీదుల్లో ప్రత్యేక పారిశుధ్యచర్యలు చేపట్టాలని పలువురు ముస్లింపెద్దలు విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ మేరకు బుధవారం పలువురు మున్సిపల్ కమీషనర్ అనూషాను ఆమె చాంబర్‌లో కలిసి వివరించారు. కందుకూరులోని అన్ని మసీదుల్లో శానిటేషన్. బ్లీచింగ్‌తో పాటు కోటకట్ట ఈద్గా ప్రాంతాలలో పారిశుధ్యచర్యలు చేపట్టాలని సూచించారు. ఖబరస్థాన్ బోర్ రిపేరు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు ముస్లిం మైనార్టీ అహ్మద్ భాషా,మాజీ పట్టణ అధ్యక్షులు ఖాదర్,పట్టణ ప్రధాన కార్యదర్శి ముస్లిం మైనార్టీ నసీర్, పట్టణ ఉపాధ్యక్షులు ముస్లిం మైనార్టీ కుద్దోస్. 7,15వ వార్డుల టిడిపి నాయకులు ఖాదర్‌వలీ,గౌస్ బాషాలు ఉన్నారు.

## నేడే గుడ్లూరులో విద్యుత్ లోకాదలత్

**కందుకూరు ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**

ఈ నెల 19వ తేదీన గుడ్లూరులో విద్యుత్‌వినియోగదారుకు అదాలత్ మరియు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు కందుకూరు విద్యుత్ ఈఈ వీరయ్య తెలిపారు. సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్,ఎన్ విక్టర్ ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. ఉదయం 10గం॥ నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్లోని కందుకూరు టౌను,కందుకూరు రూరల్,పొన్నలూరు, కొండేపి, జరుగుమల్లి,సింగరాయకొండ, ఉలవపాడు,గుడ్లూరు, వలేటివారిపాలెం మరియు లింగసముద్రం మండలాల విద్యుత్ వినియోగదారులు పాల్గొని తమ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

**శుభాల రంజాన్ మాసానికి స్వాగతం - పవిత్ర మాసం సద్దుద్దేశాన్ని చాటి చెబుదాం**

**- వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్**

**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



శుభాల రంజాన్ మాసానికి స్వాగతం చెప్తూ ఈ పవిత్ర మాస సద్దుద్దేశాన్ని యావత్తు సమాజానికి చాటిచెబుదామని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు. రంజాన్ మాసం ప్రారంభం నేపథ్యంలో ఆయన తన సందేశాన్ని వ్యక్తం చేశారు. రంజాన్ మాసంలో ముస్లింలు పాటించే ఉపవాస దీక్ష ఉద్దేశం పేదోడి ఆకలి బాధను అర్థంచేసుకొనేందుకేనని ఆయన పేర్కొన్నారు. పేదోడి ఆకలి తీర్చి రంజాన్ మాసంలో పాటించే శాంతియుత జీవన విధానం మిగిలిన పదకొండు మాసాలు పాటించేలా ప్రేరేపించడమే ఈ పవిత్ర మాసం ఉద్దేశమని ఆయన వెల్లడించారు. ఈ సందేశాన్ని ప్రతి ఒక్క ముస్లిం యావత్తు సమాజంలో బలంగా తీసుకెళ్లి మన దేశ భిన్నత్వంలో ఏకత్వం కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. మంచి సందేశాన్ని పాటించడమే కాదు వాటిని యావత్తు సమాజానికి తెలియజేస్తేనే సమసమాజ లక్ష్యం, ఆకలి లేని రాజ్యం, శాంతియుత జీవన విధాన సమాజం ఏర్పాటుకు కారణమవుతుందని ఆయన వెల్లడించారు.

**రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన**

**కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్**

**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



ముస్లిం సోదర సోదరీమణులు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు, నమాజ్ ప్రార్థనలు, దానధర్మాల ద్వారా ఆత్మపరిశీలన, ఆధ్యాత్మిక శుద్ధి కలిగే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ మాసం సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, మత సామరస్యాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో శాంతి, సుఖసంతోషాలు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షిస్తూ, ఈ పవిత్ర మాసం ప్రజలందరికీ ఆనందం, ఆత్మసంతృప్తి తీసుకురావాలని కోరుకున్నారు. రంజాన్ సందర్భంగా ప్రేమ, సహనం, ఐక్యతతో ముందుకు సాగాలని కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు.

## కంచర్లవారిపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో వార్షికోత్సవం

**-10వ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు**

**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**




కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంచర్లవారిపల్లిలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు సి. విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వెలిగండ్ల మండల విద్యాశాఖాధికారి దాసు ప్రసాద్, పి.సి.పల్లి మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసచారి, రిటైర్డ్ మండల విద్యాశాఖాధికారి రవీంద్ర ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి అత్యంత కీలక దశ అని, విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటీవల జూన్‌లో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు కె. పదిలం బాబు, ఎన్. రమేష్‌లు పదో తరగతి చదువుతున్న 105 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసి విజయవంతం కావాలని ఆశీర్వదించారు. పాఠశాల పూర్వవిద్యార్థి వెంకటరావు గ్రంథాలయ అభివృద్ధి కోసం రూ.3,000 విరాళంగా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

## పరీదు అమ్మకీ నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పాపారావు

**దర్శి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలో ముస్లిం బజార్ టీడీపీ.మాజీ వార్డు నెంబర్ షేక్ ఫరీద్ అమ్మగారు. మృతి చెందడం జరిగింది. ఆమె మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు . మరియు టిడిపి నాయకులు యాదగిరి వాసు. జూపల్లి కోటేశ్వరరావు. వార్డు నెంబర్ ఓల్గీ బాబు. బాజీ ఎంపీటీసీ మోలాలి మాజీ నెంబర్ నాగూర్.దారం శెట్టి మధు మరియు టిడిపి నివాళులర్పించడం జరిగింది .

## వేముల బండలో పొలం పిలుస్తుంది

**ముండ్లమూరు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



మండలంలోని వేముల మరియు వేములబండ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుమల రావు మాట్లాడుతూ ప్రతి రైతు రబీ సీజన్ 2025 26 లో వేసిన ప్రతి పంటను పంట నమోదు ( ఈ క్రాప్ బుకింగ్)చేసుకోవాలన్నారు. రబీ 2025 26 సీజన్లో సాగు చేసిన ప్రతి పంటలను ఈ పంట నమోదు చేయాలని చెప్పారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల రైతులందరూ ఫార్మర్ ఐడి రైతు నమోదు సంఖ్య కలిగి ఉండాలని రైతు రిజిస్ట్రేషన్ ఐడి ఉంటేనే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,గ్రామ వ్యవసాయ సహాయకులు తిప్పస్వామి, బాజీ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు .

**దర్శి ఉప కార్య నిర్వాహక ఇంజనీర్‌గా ఏ. ఎల్. వి. ఎన్. ఎం. బి. కోటేశ్వరరావు**

**దర్శి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



దర్శి ఉపకార్య నిర్వహణ ఇంజనీర్ వారి కార్యాలయంలో దర్శి ఉపకార్య నిర్వాహక ఇంజనీర్‌గా ఏ.ఎల్. వి. ఎన్. ఎం. బి. కోటేశ్వరరావు బాధ్యతలు చేపట్టినారు తదుపరి హౌసింగ్ స్టాఫ్ ఐదు మండలాల ఎంఐసీలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తో పరిచయ కార్యక్రమము మరియు ప్రోగ్రెస్ మీద రివ్యూ చేయడం జరిగినది. ఈ రివ్యూ మీటింగ్ లో దర్శి MPDO కల్పన. పాల్గొనడం జరిగినది.

## పెద్దదోర్నాల వెలుగొండ ప్రాజెక్టు వద్ద జిల్లా కలెక్టర్ పర్యటన

**పెద్దదోర్నాల,పిబ్రవరి 18,ప్రభాతవార్త**





దోర్నాల, గంజివారిపల్లె లో ఈనెల 25వ తేదీన ముఖ్యమంత్రి పర్యట జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వెల్లడి పెద్ద దోర్నాల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త పెద్దదోర్నాల మండలంలోఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఖరారైనట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వెల్లడించారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి దోర్నాలమండలంలోని కొత్తూరు, గంజివారిపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రాజెక్టు ఫీడర్, కెనాల్, ముఖ్యమంత్రి హెలిప్యాడ్, సభా ప్రాంగణ స్థలాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. సీఎం పర్యటన కన్వాయ్ వెళ్లే గ్రామాల్లో రోడ్లు, విద్యుత్ లైన్లు చెట్లు సీఎం కాన్వాయ్‌కి అడ్డంకు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు . ఫీడర్ కెనాల్ వద్ద ముఖ్యమంత్రి భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ఈ పర్యటనపై మరోసారి జిల్లా ఎస్పీతో తాను పరిశీలిస్తానని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఇన్చార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, వెలిగొండ ప్రాజెక్టు ఎస్సీ అబూతాలీమ్, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బారెడ్డి, డీఎస్పీ యు.నాగరాజు, మండలంలోనిరెవెన్యూ,పంచాయతీరాజ్,ఇరిగేషన్,వెలుగొండ ప్రాజెక్టు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు Dr. కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు**

**దర్శి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు అత్యంత ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా కేంద్రం అయిన నరసరావుపేట లోని టీడీపీ కార్యాలయం నందు బుధవారం ఉదయం భారీ కేక్ కట్ చేసి కడియాల వెంకటేశ్వర రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి దర్శి నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు, కూటమి శ్రేణులు. ముఖ్య అతిధులు గా పాల్గొన్న దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. టిడిపి సీనియర్ నాయకులు కడియాల రమేష్. ఈ వేడుకల్లో దర్శి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు మరియు దర్శి సొసైటీ బ్యాంక్ చైర్మన్ కలువకొలను చంద్రశేఖర్, దర్శి ఏ.ఎం.సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ, మండలాల అధ్యక్షులు పిడతల నెమిలయ్య, మరెళ్ల వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, కూరపాటి శ్రీను, చిన్నా, దర్శి నియోజకవర్గ ఐ.టిడిపి అధ్యక్షులు యస్.వి.రామయ్య, సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, శ్రీనాద్, వరగాని పౌలు, వెంకన్న చౌదరి, పిన్నిక రమేష్, రాచకొండ వెంకట్రావు, మన్నెం రమేష్ స్థానిక నేతలు, రూపినేని రామారావు, పరిశుద్ధరావు, మోడీ వెంకటేశ్వర్లు స్థానిక నేతలు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన బూచేపల్లి

**- ఎమ్మెల్సీ తలశిల రఘురాం తండ్రికీ నివాళులర్పించిన బూచేపల్లి**

**- హాస్పటల్లో కార్యకర్తని పరామర్శించిన బూచేపల్లి**

**దర్శి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**





గుంటూరులో కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి జైలుకు తరలించిన మాజీ మంత్రివర్యులు రాష్ట్ర కాపు సంఘం నేత అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను బుధవారం వారి నివాసంలో పరామర్శించి అండగా ఉంటామని తెలిపిన దర్శి ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నాయకులని అక్రమంగా అరెస్టు చేస్తున్నారని సరైన పద్ధతి కాదన్నారు. అనంతరం విజయవాడలోని ఎమ్మెల్సీ తలశిల రఘురాం తండ్రి చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. అనంతరం గుంటూరు ఆర్కా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కురిచేడు గ్రామానికి చెందిన ఆవులమంద నందన ను పరామర్శించిన దర్శి లీలిత ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పశువులల్లో వచ్చే పరాన్నజీవుల నిర్మూలనపైన అవగాహన కార్యక్రమం

**దర్శి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



పశువుల్లో వచ్చే పరాన్నజీవుల నిర్మూలనపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని దర్శి పశువైద్య అధికారి డా. యం.బసవయ్య ద్వారా కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పశువులలో పరాన్నజీవుల సమస్యలు ప్రధానంగా కలుషితమైన మేత, నీరు మరియు అపరిశుభ్రమైన షెడ్లు లేదా పశువుల పాకలు ద్వారా వ్యాప్తి చేదుతాయని తెలియజేశారు. దీనివల్ల పశువులలో ఆకలి మందగించడం, రక్తహీనత, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. పశువులలో ముఖ్యంగా రెండు రకాలుగా పరాన్నజీవుల సమస్యలు వస్తాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా.టి.మానస, డా.టి వేంకటేశ్వరరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలి

**- జిల్లా విద్యుత్ ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు**



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరపరా చేయాలని జిల్లా విద్యుత్తు సూపర్నిండెంట్ కట్ట వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం స్థానిక విద్యుత్ ఉప కేంద్రంలో సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. జాగ్రత్తతో విధులు నిర్వహించాలని, వినియోగదారులతో మమేకం కావాలని వివిధ సూచనలు చేశారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని, ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఒంగోలు పర్యవేక్షణ ఇంజనీర్ హైమావతి, దరిశి పర్యవేక్షణ ఇంజనీర్ పి శ్రీనివాసులు, పొదిలి ఏ డి ఏ డి హరిబాబు,కొనకనమిట్లఏఈఎస్‌వీరబ్రహ్మంవిద్యుత్‌సిబ్బంది పాల్గొన్నారు. 50విద్యుత్ శౌర్యం కేసులు నమోదు. మండల పలు గ్రామాలలో అక్రమంగా విద్యుత్తును వినియోగిస్తున్న 50 మందిపై విద్యుత్ చౌర్యం కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి రు.3,03000లు అపరాద రుసుము వసూలు చేసినట్లు విజిలెన్స్ ఒంగోలు పర్యవేక్షణ అధికారిని హైమావతి తెలిపారు. 33 బ్యాచ్ లుగా సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. 1696 విద్యుత్తు కనెక్షన్లను తనిఖీలు చేసినట్లు విజిలెన్స్ పర్యవేక్షణ అధికారి హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి పర్యవేక్షణ ఇంజనీర్ పి శ్రీనివాసులు, ఏ డి ఏ డి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**యూనిట్ల అభివృద్ధికి ఓఎస్ఎఫ్ నుంచి రు.75,000 వరకు నిధులు**

**- తీర్మానాలు పూర్తి చేయాలని డిపిఎం దానం సూచన**

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



పొదిలి మండలం కొనకనమిట్లలో వన్ స్టాప్ ఫెసిలిటీ (ఓఎస్ఎఫ్) సిబ్బందికి సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో డిపిఎం ఎల్‌హెచ్‌డీ దానం మాట్లాడుతూ, పొదిలి , కొనకనమిట్ల మండలాల్లో గుర్తించిన యూనిట్లను ఎంటర్‌ప్రైజెస్‌గా అభివృద్ధి చేయడానికి ఓఎస్ఎఫ్ ద్వారా ఒక్కో యూనిట్‌కు రూ.75,000 మించకుండా నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అయితే ఈ నిధులు పొందాలంటే పొదుపు సంఘం ,గ్రామ సంఘం ,మండల సమాఖ్య , బీఆర్‌సీ తీర్మానాలు సక్రమంగా పూర్తి చేయాలని ఓఎస్ఎఫ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కృష్ణారెడ్డి, బీటీసీలు, బీడీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

## రోంపేరు వరద కాలువ పునరుద్ధరణకు రూ.26.50 కోట్లు విడుదల

**- మంత్రి నిమ్మల రామానాయుడికి ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు**

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

బాపట్ల జిల్లాలోని రోంపేరు రైట్ ఆర్మ్ డ్రెయిన్‌ను డ్రెడ్జింగ్ చేపట్టేందుకు ఈ నిధులు చేయడంతో బుధవారం ఎమ్మెల్యే ఏలూరి మంగళగిరిలో మంత్రి నిమ్మల రామానాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రోంపేరు పరివాహక ప్రాంతాల్లో వరదల సమయంలో వరద నీటితో పంటపొలాలు నీటమునిగి రైతులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా సిల్ట్ పేరుకుపోవడంతో డ్రెయిన్‌లో నీటి ప్రవాహంమందగించి వరద ముప్పు పెరిగి సమస్యలుతలెత్తుతున్నాయని ఆయన వివరించారు .ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో డ్రెడ్జింగ్ పనులు పూర్తయితే సుమారు 75 వేల ఎకరాలకు వరద ముప్పు తగ్గి రైతులకు ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులు నాణ్యతతో,వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించనున్నట్లు తెలిపారు. రైతు ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రాంత ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. రైతుల పక్షాన మంత్రికి ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే ఏలూరి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

8_8.qxd 2/19/2026 12:45 AM Page 1



# బాలుడి అనుమానాస్పద మృతి

## - కుటుంబానికి ధైర్యం చెప్పిన టీడీపీ నేతలు



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన సయ్యద్ అలి కుమారుడు సింగరాయకొండలోని నవోదయ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతూ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. బాలుడి అకాల మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై స్పందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తో ఫోన్ ద్వారా మాట్లాడించారు. బాలుడి మృతి పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఇది అత్యంత బాధాకరమైన సంఘటన అని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఘటనపై సమగ్ర విచారణ జరిపించి నిజాలు వెలుగులోకి తేవాలని సంబంధిత అధికారులను కోరుతామని తెలిపారు. కుటుంబానికి అవసరమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్ తదితర నాయకులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి అండ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో చర్చించి అవసరమైన సహాయ చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు. పరామర్శ కార్యక్రమంలో టౌన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# విశాఖ - కనిగిరి రాజకీయాలపై కీలక చర్చలు

## - సజ్జల రామకృష్ణ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
రాష్ట్ర వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డిను కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు బుధవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతం, కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ ప్రస్తుత కార్యకలాపాలు, నాయకత్వ సమన్వయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు పార్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇద్దరు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాల రూపకల్పన, ప్రజా సమస్యలపై పార్టీ వైఖరి వంటి అంశాలపై కూడా విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఈ సందర్భంగా సూచనలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# పెన్నా కుటుంబానికి ధైర్యం చెప్పిన దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెన్నా వెంకటేశ్వర్లు సతీమణి పెన్నా శ్రీలక్ష్మి మ్మ డయాబెటిస్ కారణంగా ఇటీవల కుడికాలు తొలగించుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఎన్జీవో కాలనీలోని వారి నివాసానికి వెళ్లి శ్రీలక్ష్మి మ్మని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స వివరాలను పెన్నా వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. శ్రీలక్ష్మి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం, సిరుప గోవర్ధన్ రెడ్డి, శ్రీరామ సతీష్, కంటు గురవయ్య, పల్నాటి భాస్కర్ రెడ్డి, అయిమెల్ల నాగమణి, లక్ష్మి, షేక్ మస్తాన్ షరీఫ్, వంకదారి రాజా, గోనదానయ్య, బలసాని యెహోషువ, కేతినేని నరసింహారావు, నంబూరి హరి, శనగం ప్రసాదు, రాపూరి రవి, షేక్ కాజా, నర్సింగ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు శ్రీలక్ష్మి త్వరగా ఆరోగ్యవంతురాలిగా మారాలని ఆకాంక్షించారు.

# కనిగిరిలో రూ.14.90 లక్షలతో డ్రైన్స్ పనులకు శంకుస్థాపన





**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని 7వ వార్డు కొత్తూరు బీసీ కాలనీ, చింతగుంట్ల బజార్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు, కనిగిరి శాసనసభ్యుడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో రూ.14 లక్షల 90 వేల వ్యయంతో మంజూరైన కొత్త డ్రైన్స్ నిర్మాణపనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు. తెలుగుయువత అధ్యక్షుడు అచ్చల రవి, క్లస్టర్ ఇంచార్జీలు బుల్లా బాబు, షేక్ రహ్మాన్, ఒంగోలు పార్లమెంట్ సహాయక కార్యదర్శి షేక్ షరీఫ్, తెలుగుమహిళ నాయకురాలు కరణం అరుణమ్మ, వార్డు అధ్యక్షులు పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెన్న శ్రీనివాసులు రెడ్డి, ఏనుగు శ్రీనివాసులు రెడ్డి, గుడిపాటి ఖాదర్, చొప్పరపు తిరుపతయ్య, కుంచం జాకరయ్య, ముకుంద నాయుడు తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా వార్డు నాయకులు ఉండేలా శ్రీను, రామకృష్ణ, రమేష్, రవికుమార్, శ్రీను, అల్లూరిరెడ్డి, బాలాజీ, నాగేంద్ర, అలాగే నీలిశెట్టి అంజి నాయుడు, నాగ పాతూరు, షేక్ నిజాముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య, నరేష్ ముత్యాల, డానియల్, జనార్ధన్, బ్రహ్మం, కిరణ్, మల్లికార్జున, బాలు తదితరులు పాల్గొన్నారు. డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతీయ ప్రజలకు ఈ పనులు పూర్తి అయితే ఉపశమనం కలుగుతుందని నాయకులు తెలిపారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు

# శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం వైసిపి పార్లమెంటు పరిశీలకులు కదిరి బాబురావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, నమాజ్ ప్రార్థనలు, దానధర్మాలు మనసుకు ప్రశాంతతను, సమాజానికి ఐక్యతను అందిస్తాయని అన్నారు. రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సహనం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షిస్తూ, ఈ పవిత్ర మాసం ప్రజలందరికీ ఆనందం, ఆత్మసంతృప్తి తీసుకురావాలని కోరుకున్నారు. రంజాన్ మాసం సందర్భంగా సామాజిక సమగ్రత, మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పిలుపునిచ్చారు.

# రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
షేక్ ఫిరోజ్ముస్లిం సోదర సోదరీమణులు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు కనిగిరి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు, నమాజ్ ప్రార్థనలు, దానధర్మాల ద్వారా ఆత్మపరిశీలనకు, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ మాసం సమాజంలో ప్రేమ, సహనం, సోదరభావం, ఐక్యతను బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షిస్తూ, ఈ పవిత్ర మాసం అందరికీ ఆనందం, ఆత్మసంతృప్తి తీసుకురావాలని కోరుకున్నారు. రంజాన్ సందర్భంగా మత సామరస్యం, సామాజిక సమగ్రత మరింత పెరగాలని ఎమ్మెల్యేఉగ్ర, షేక్ ఫిరోజ్ ఆకాంక్షించారు.

# సింగరకొండ తిరునాళ్ల విజయవంతం చేయాలి

## - అన్నీ శాఖల అధికారులు, సమన్వయంతో పనిచేయాలి
## - త్రాగు నీరు, మజ్జిగ, ఏర్పాటుకు దాతలు సహకరించాలి
## - శానిటేషన్, పారిశుద్యం లోపం లేకుండా చూడాలి
## - సిసి కెమెరాల ద్వారా శాంతి భద్రతలను పర్యవేక్షించాలి
## - 71వ వార్షిక తిరునాళ్ళకు భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి
## - సమన్వయ కమిటీ సమావేశంలో - ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న



**అద్దంకి , ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింగరకొండ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 71వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిపేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని అద్దంకి ఆర్ డి ఓ కె. లక్ష్మీప్రసన్న అన్నారు. బుధవారం సింగరకొండ టిటిడి కళ్యాణ మండపంలో అధికారులతో తిరుణాళ్ళ నిర్వహణపై అన్నీ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం ఆర్‌డిఒ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి మదమంచి తిమ్మనాయుడు మాట్లాడుతూ దేవస్థానం తరుపున నుండి మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు స్నానపు గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదనంగా బయో టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. క్యూలైన్లో ఉన్న చిన్నపిల్లల కు పాలు, భక్తులకు తాగునీరు మజ్జిగ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దేవస్థానం విద్యుత్ అలంకరణ ఏర్పాటు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండల అధికారులు వివిధ శాఖల నుండి ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ సింగరకొండకు ప్రత్యేకంగా బస్సులు నడుపుతామన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు తిరునాళ్లకు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని దానికి తగ్గట్లుగా బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని డిపో మేనేజర్ బెల్లం రామ్మోహన్ రావు తెలిపారు. విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్తు అందించడం జరుగుతుందని తగువిధంగా ఏర్పాట్లు చేసుకుంటామని విద్యుత్ అధికారులు దామోదరం తెలిపారు. పంచాయతీరాజ్ అధికారులు మాట్లాడుతూ త్రాగునీటి ఏర్పాట్లు చేస్తామన్నారు. మండల ప్రజాపరిషత్తు ఎంపీడీవో వరుధిని మాట్లాడుతూ పారిశుధ్యం లోపం లేకుండా సింగర కొండలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. దేవస్థానం వద్ద వివిధ సామాజిక వర్గాల కు సంబంధించిన అన్నదాన సత్రాలలో ఉదయము నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని సత్రాల నిర్వాహకులు తెలిపారు. సీఐ ఆరాధ్యుల సుబ్బరాజు మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకుంటామని భారీ సంఖ్యలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఉన్నతాధికారులకు తగు సమాచారం ఇచ్చి పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తామని సి.ఐ. వెల్లడించారు. తిరునాళ్లకు ప్రభలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు తగినన్ని పాసులు మంజూరు చేయాలని వారు కోరారు. దీనికి ఆర్డిఓ లక్ష్మీప్రసన్న స్పందించి తగువిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుణాలలో ప్రభల వద్ద మరింత ధ్వని శబ్ద కాలుష్యం లేకుండా కొంతమేర తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాసంఘాల నాయకులు కోరారు. తిరుణాలలో మద్యం అమ్మకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ప్రజా సంఘాల వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల ప్రధాన అధికారులు ఆలయ పాలక మండల చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు, శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, ఆయా దేవాలయాల పాలక మండళ్ళ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తామర గింజల మహిమ ఆరోగ్యానికి వరమా జాగ్రత్తలు ఏమిటి

## - కెవికె హోమ్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ టి మానస



**దర్శి ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
ఫూల్ మఖానా ఆరోగ్య ప్రయోజనాలు వైద్య ఉపయోగాలు మరియు దాని దుష్ప్రభావాలుబహుశా తామర గింజలు అంటే ఎవరికి తెలియదు. ఇవి ఫూల్ మఖానా గానే అందరికి తెలుసు. వీటినే ఫ్నీ విల్లు అని కూడా అంటారు. నార్త్ ఇండియాలో వీటిని ఎక్కువగా వాడుతారు. ప్రతి పండగకి వీటితో వంటలు చేసి దేవుడికి నైవేద్యం సమర్పించడం ఆచారంగా వస్తుంది. మొత్తం తూర్పు ఆసియాలో ఎక్కువగా వాడే ఆహార పదార్థం ఇది. ఇవి బీహార్ లో ఎక్కువగా పండిస్తారు. ఈ తామర గింజలు తెలుపు ముదురు గోధుమ రంగులలో దొరుకుతాయి. వీటిని పచ్చిగా, ఎండబెట్టి, ఉడకబెట్టి తీసుకుంటారు. వీటిని పచ్చిగా తీసుకోవడం మరింత శ్రేష్టం. వీటిని కూరలు, స్వీట్స్, సూప్స్ మరియు స్నాక్స్‌గ తీసుకుంటారు. వీటిని సాంప్రదాయ వైద్యంలో ఎక్కువగా వాడుతారు. పోషకాల గురించి వివరించారు.

**లాభాలు:** అనీమియా, పిత్త, కఫవైద్యంలో వీటిని ఎక్కువగా వాడుతారు. డయేరియాను నియంత్రిస్తుంది, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. కీళ్లనొప్పులను తగ్గిస్తుంది, నిద్రలేమి సమస్యను నివారిస్తుంది. స్త్రీ, పురుషులలో ఇది ఒక మంచి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. గర్భిణీలకు, బాలింతలకు ఇది ఒక బలవర్ధకమైన ఆహారం. సోడియం తక్కువగా వుండి పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల బీ.పి వ్యాధిగ్రస్తులకు చాల మంచిది. దెబ్బతిన్న ఎంజైములను బాగుచేస్తుంది. శరీరంలోని ఫ్రి రాడికల్స్‌ను, టాక్సిన్స్‌నుబయటకు పంపిస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఉండడంవల్ల డైట్ పాటించేవారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు మరియు బరువుతగ్గాలను కునేవారికి చాలాబాగా ఉపకరిస్తుంది. నష్టాలు:కొందరికి ఈ తామర గింజలు పడవు. ఎలర్జీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఇంకా ఇది బ్లడ్‌లో షుగర్ లెవెల్స్‌ని తగ్గిస్తుంది అందువలన షుగర్ వ్యాధిగ్రస్తులు వీటిని మోతాదులో తీసుకోవాలి.

## రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
చింతలచెరువు సత్యనారాయణ రెడ్డిముస్లిం సోదర సోదరీమణులు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు, నమాజ్ ప్రార్థనలు, దానధర్మాల ద్వారా ఆత్మశుద్ధి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ మాసం సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, మత సామరస్యాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రతి ఇంటిలో శాంతి, సుఖసంతోషాలు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షి స్తూ, ఈ పవిత్ర మాసం ప్రజలందరికీ ఆనందం, ఆత్మసంతృప్తి తీసుకురావాలని కోరుకున్నారు. రంజాన్ సందర్భంగా ప్రేమ, సహనం, ఐక్యతతో ముందుకు సాగాలని వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరి అల్లు తనూజ శ్రీనివాసులు కుమారుడు అల్లు వెంకట్ వివాహం మార్చి 5వ తేదీన విజయవాడలో జరుగుతుంది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ ప్రార్థనలు ఆరంభం

## - మసీదులకు విద్యుత్ దీపాలు అలంకరణ



**బల్లికురవ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
పవిత్ర రంజాన్ మాసం నెలవంక, దర్శనంతో బుధవారం, పరమ పవిత్రంగా ఆరంభమైంది. మొదటి రోజున ముస్లింలు తెల్లవారుజామున సహరితో ఉపవాస దీక్షలు ఆరంభించారు. సూర్యాస్తమయం తర్వాత ఇఫ్తార్‌తో ఉపవాస దీక్షను విరమించి ప్రత్యేక నమాజులు, ఖురాన్ చదవటం ద్వారా అత్యంత భక్తిశ్రద్ధలతో మాసాన్ని ఆరంభించారు. బల్లికురవ, కొనిదిన, వల్లాపల్లి, కొప్పెరపాడు, ముక్తేశ్వరం, వైదన గ్రామాలలో మసీదులను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్న పానీయాలు లేకుండా ముస్లిం సోదరులు పవిత్రంగా ఉపవాస దీక్ష కొనసాగిస్తారు. రాత్రివేళ మసీదులలో సుదీర్ఘమైన ప్రార్థన తారవి నమాజ్ చేస్తారు. పవిత్ర గ్రంథం ఖురాన్ వెల్లడైన మాసం కావడంతో రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కురాన్ చదువుతారు . రంజాన్ మాసంలో కేవలం ఆహారానికి దూరంగా ఉండటమే కాకుండా, మనసు, శరీరం, ఆత్మలను ఆధ్యాత్మిక భక్తి భావంతో నింపటం గా ముస్లిం సోదరులు భావిస్తారు.

# రంజాన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి



**అద్దంకి , ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అద్దంకి నియోజకవర్గ ముస్లిం సోదరుల కోసం గొట్టిపాటి యూత్" రూపొందించిన ఉపవాస దీక్షల జేబు క్యాలెండర్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల అందరి జీవితాల్లో శాంతి, సౌహార్దతలు నింపాలని అకాంక్షించారు. తెలుగుదేశం ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. దుల్హన్ పథకం, హజ్ యాత్రలకు లక్ష రూపాయలు చొప్పున సాయం అందిస్తున్నామని, ఇమామ్, మోజన్‌లకు గౌరవ వేతనాలు చెల్లిస్తున్నామని గుర్తుచేశారు. 4 రిజర్వేషన్ల రక్షణ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మసూద్, మోతాదు భాషా, ఖాదర్ మస్తాన్, మీరావలి, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరకొండ తిరునాళ్ళలో లౌడ్ స్పీకర్ల సౌండ్ పోల్యూషన్ తగ్గించాలి

## - ఆర్‌డిఒకి ప్రజా సంఘ నేతల వినతి



**అద్దంకి , ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
సింగరకొండ తిరునాళ్ల సందర్భంగా సింగరకొండ సత్రముల నిర్వాహకుల, విద్యుత్ ప్రభలు కట్టే ఆశావహులుతో సింగరకొండలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అద్దంకి పట్టణ ప్రజా సంఘాల తరఫున అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ విపరీతమైన లౌడ్ స్పీకర్స్‌తో భక్తులు, సందర్శకులు ఇబ్బంది పడుతున్నారని మైక్ సెట్స్‌ను, మైక్ సెట్ గొట్టాలు తగ్గించే దిశలో అధికారుల చర్యలు తీసుకోవాలని అద్దంకి పట్టణ ప్రజా సంఘాల తరఫున అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మనం త్రిమూర్తులు, జిల్లా ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కావూరు రఘు చంద్, రిటైర్డ్ ఆర్మీ సిహెచ్ శేషారెడ్డి, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు, ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ వై హనుమంతరావు, సంతకాలతో కూడిన వినతి పత్రమును ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మండల తాసిల్దార్ శ్రీచరణ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు, ప్రజాసంఘాల బాధ్యులు వినతి పత్రాలు అందజేశారు.

# శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**అద్దంకి, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
మండలంలో శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. అద్దంకిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరకు శనగలు రైతులు అమ్ముకోవచ్చని తెలిపారు. క్వింటాల్ కి 5875 రూపాయలు లభిస్తుంది అని తెలిపారు. రైతులు తక్కువ ధరకి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవద్దని సూచించారు. శనగ సాగు చేసిన వారు గ్రామ వ్యవసాయ సహాయకులు లను కలిసి ఈ పంట నమోదుతో పాటు ఈకెవైసి కూడా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు చేయని పంట కొనరని తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వేమారెడ్డి అన్నసత్ర కార్యవర్గ సమావేశం

## - తిరునాళ్ళకు పెద్ద ఎత్తున అన్నదాన నిర్వహించాలని తీర్మానం




**అద్దంకి , ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
సింగరకొండలోని వేమారెడ్డి సేవా సమితి అన్నదాన సత్ర కార్యవర్గసమావేశం బుధవారం సత్ర అధ్యక్షులు ప్రభాకరరెడ్డి అధ్యక్షతన జరిగింది. సత్ర భవనాన్ని అన్నీ వసతులతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, సత్ర ప్రాంగణాన్ని సిసితో ఫ్లోరింగ్ చేయాలని తీర్మానించారు. గత ఏడాది కాలం లావాదేవీలు, జమఖర్చులకు సంబంధించి, సమావేశంలో చర్చించి ఆమోదించారు. అయితే సింగరకొండ 71 వార్షిక తిరునాళ్ళ మార్చి 2న జరగనున్న నేపధ్యంలో ఆరోజు ఉదయం నుండే తిరునాళ్ళకు వచ్చే వారికి సామాజిక వర్గాలతో నిమిత్తం లేకుండా భక్తుల అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని మరుసటి రోజు 3వ తేది తెల్లవారు జామువరకు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకరరెడ్డి, చలమారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, అంజిరెడ్డి, ఎ.ప్రభాకరరెడ్డి, సోమా శ్రీనివాసరెడ్డితోపాటు నియోజకవర్గంలోని పలువురు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో పర్యటించనున్న చింతలపూడి

**అద్దంకి , ఫిబ్రవరి 18,ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మండలంలోని మధ్యాహ్నం 12:30 గంటలకు చిన్న కొత్తపల్లి గ్రామం నందు మాగంటి రాఘవ తండ్రి మాగంటి వెంకటరమణయ్య పెద్ద కర్మకు హాజరవుతారని, 1గంటకు జె.పంగులూరు మండలం, రేణింగవరం గ్రామంలో వైయస్ఆర్ సీపీ నాయకులు యాతం శ్రీనివాసరెడ్డి తండ్రి యాతం పెద్దఅంజిరెడ్డి పెద్ద కర్మకు హాజరవుతారని, రాత్రి 8 గంటలకు సంతమాగులూరు మండలం, ఏల్చూరు గ్రామం నందు పావులూరి వారి వివాహానికి హాజరవుతారని ఆయన కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

# వైయస్సార్సీపి వార్డు కమిటీల ఎంపిక సమావేశం



**కనిగిరి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని 11 వ వార్డు దేవాంగ నగర్ నందు వార్డు కమిటీ ఎంపిక సమావేశం కనిగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సూచనలు మేరకు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన బుధవారం వార్డు కమిటీల ఎంపికకై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖరాంజీ భాషా, షేక్ మోలాలి, పీరా హుసేన్, మస్తాన్, తలమాల మస్తాన్, వెండి ఖాసీం, సున్ను మహబూబాషా తదితరులు పాల్గొన్నారు.

# గోళ్ళమూడి సాయిబాబా మరణం పార్టీకి తీరని లోటు



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని మార్టూరు మండలం నందుబొబ్బేపల్లి గ్రామానికి చెందిన గోళ్ళమూడి సాయిబాబా హైదరాబాద్, లింగంపల్లి రైల్వే స్టేషన్ రైలు క్రింద జారీ పడుట వలన శనిపోవటం జరిగింది, ఈ విషయాన్ని తెలుసుకున్న పర్చూరు నియోజకవర్గ వైయస్సార్సీపి పార్టీ ఇన్చార్జి గాదే మధుసూదన్ రెడ్డి సాయిబాబా కుటుంబ యజమాని చాలా బాధాకరమైన విషయం వారి కుటుంబ సభ్యులు అయినటువంటి కుటుంబ యజమానిరాలు సులోచన, కుమారుడు యేసు రత్నం, కుమార్తె సుధారాణి కుటుంబానికి, తీరనిలోటని పార్టీ ద్వారా కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేయడం జరిగింది, పార్టీ ద్వారా మట్టి ఖర్చులకు నియమితము కొంత ఆర్థిక సహాయం మార్టూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంపని వీరయ్య చౌదరి ద్వారా అందించటం జరిగింది, ఈ కార్యక్రమనాకి బొబ్బపల్లి సర్పంచ్ తాళ్లూరి కోటేశ్వరరావు, ఉప్పలపాటి అనిల్‌కుమార్, మైలా చిన్న నాగేశ్వరరావు, అట్లూరి వెంకయ్య, అట్లూరి జైపాల్, లింగారావు, గ్రామ ఉపఅధ్యక్షులు తైదాల శ్రీనివాసరావు, మోషే నాయక్, మహిళలు అధికసంఖ్యలోపాల్గొనిఘనమైన నివాళులు అర్పించారు.

